ANDHRA BHOOMI Regd. No. B/SD-4,
SECUNDERABAD, ANDHRA PRADESH.

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

నంపుటి : 15 సంచిక 275 • సికింద్రాబాద్ 7—7—1975 సోమవారం • 6 పేజీలు : 25 పైసలు

శుభవార్త
నేడే ప్రారంభం! వోల్డ్ ఎమ్. ఎల్. ఏ. క్వార్టర్సులో హైక్లాస్ వెజిటేరియన్ క్యాంటీన్ "సూర్యభవన్" ప్రారంభోత్సవమని తెలుపుటకు సంతసించుచున్నాము. టిఫార్లీలకు, డిన్నర్లకు మా ప్రత్యేకత.
మేనేజ్‌మెంట్
నేతాజీ రెస్టారెంట్

అత్యంత ఆకర్షణీయమైన
ఆధునిక పద్ధతిలో
మనోహరమైన బోర్డు.
ఇతర సేవలకు ప్రత్యేకంగా అందించబడునవి
బూల్‌చంద్ అండ్ కంపెనీ
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్, ఫోను 86241

రాష్ట్రంలో ఆర్థిక కార్యక్రమాల అమలుకు మార్గదర్శకసూత్రాలు

కార్యాచరణ విధానాలపై ఒకపత్రాన్ని తయారు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటన

విజయవాడ జూలై 6 (పిటిఐ) ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు జరపడానికి మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక పత్రాన్ని తయారు చేస్తున్నది. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వేదికపైన ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈ పత్రాన్ని తెలుగులోనే రూపొందిస్తున్నారని, భారం పదిరోజుల్లో తయారు కాగలదని అయన చెప్పారు. తదనంతరం కార్యక్రమాల నిర్వహణకు వీలుగా ఈ పత్రాన్ని వివిధ స్థాయిలలో కాంగ్రెస్ కార్యకర్తలకూ, అధికారులందరికీ అందజేస్తారు.

కాంగ్రెస్ పార్టీలోని ప్రముఖ నాయకులందరూ ఈ కార్యక్రమం అమలుకై ఏకీభవించి కృషి చేయడానికి నిలబడటంలో కూడా ఈ పత్రం తోడ్పడుతుందని అయన అన్నారు.

ఇక్కడ గాంధీ కొండపై రెండు రోజుల పాటు జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ శిబిరం ముగింపు సభలో ప్రసంగిస్తూ శ్రీ జలగం వెంగళరావు ఈ విషయం చెప్పారు మొత్తం 185 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని సత్వరంగా, ఎట్టి ఇబ్బందులు లేకుండా అమలు పరచడంలో రాష్ట్రం ముందడుగు వేసేట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నదని ప్రభుత్వ యంత్రాంగం అనుసరించవలసిన విధానాలలో సౌలభ్యం ఏర్పడేటట్లు చేస్తామని అయన చెప్పారు.

దరఖాస్తీకరణ అవసరాలకు సంబంధించి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రసంగిస్తూ ఈ విషయంలో ఈ పరిశీలన ప్రభుత్వం కొన్ని దర్శకాలు తీసుకున్నదని నిత్యావసర వస్తువుల పంపిణీ సమర్థవంతంగా జరిగేటట్లు చూడడానికి మహిళా సంఘాలవారి అనధికార సంస్థల లోతైన సహకారం స్వీకరించే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నదని అయన చెప్పారు.

అత్యవసర పరిస్థితిని ముఖ్యమంత్రి సమర్థిస్తూ దీనివల్ల మామూలు ప్రజల స్వాతంత్ర్యానికి ఎట్టిభంగమూ కలగలేదనే విషయం జిల్లా ప్రాంతాలలో తగిన పర్యటనలో స్పష్టమైందని ప్రభుత్వ కార్యక్రమాలకు అవరోధం కలిగించాలని ప్రయత్నించేవారికి మాత్రమే ఈ అత్యవసర పరిస్థితి ప్రతికూలమైందనీ ముఖ్యమంత్రి అన్నారు. అంతేకాక మాము ఇదివరలోలాగ పెట్టుకున్న అభ్యుదయ కార్యక్రమాలను సత్వరంగా అమలు జరిపే సువర్ణావకాశం ఏర్పడిందనీ అయన అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ వి వి రాజు రావు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి వెంకటసుబ్బయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య వర్తమానకూడా ఈ సభలో ప్రసంగించారు.

నేడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్ జూలై 6 (యు.ఎన్.ఐ) ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గం రేపు ఉదయం సమావేశమై రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తుంది

ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాలకు ఎటి శాసనసభ్యుడు తమనియోజకవర్గం పరిధిలో అమలుపరిచే విధానాలను సంపాదించడానికిగాను ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటుచేసినట్లు తెలుస్తున్నది.

కామరూ దీవుల స్వాతంత్ర్యం ప్రకటన

మోరాని (కామరూ దీవులు) జూలై 6 (రాయిటర్)

హిందూమహా సముద్రంలోని అర్చిపెలాగోలో కామరూ దీవుల పార్లమెంటు నేడు ఏకపక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నది. ఇప్పటి వరకు ఈ దీవులు ఫ్రెంచి వలసలు. పార్లమెంటు అధ్యక్షులు అహ్మద్ దిదహకలలీ ఈ ప్రొగ్రామ్ స్వతంత్ర దేశాన్ని ప్రకటించారు. ప్రతిపాదనకు అనుకూలంగా 33 మంది వోటు చేయగా ఆరుగురు వోటింగ్‌లో పాల్గొనలేదు. వ్యతిరేకంగా ఎవరూ వోటు చేయలేదు.

పట్టణాలలో స్థలాలపై గరిష్ఠ పరిమితికి త్వరలో కొత్త శాసనం

ఆర్థిక మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

మద్రాసు, జూలై 6 (యుఎన్ఐ) పట్టణాలలో స్థలాలపై గరిష్ఠ పరిమితి విధించే ఈ శాసనాలు త్వరలో అమలుకు వస్తాయని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. నగరాలు పట్టణాలలో భూములపై సమాన వ్యవస్థకు సవాలు కలుగని రీతిలో క్రమంగా తగ్గించవలసి అవసరమని అయన అన్నారు.

మరి కొద్ది సంవత్సరాలలో ధరలు తగ్గవలసిన ఆర్థిక మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఈ గరిష్ఠ పరిమితి చట్టం నుండి ప్రభుత్వం తప్పించుకోకుండా రియాయితీ కలిగించాల్సిన అవసరాన్ని వెనుకటి తేదీనుండి అంటే ఇదివరకే మొదలైన ఆర్థిక కార్యక్రమం ప్రకటించిన నాటి నుండియే వర్తింపజేయడం అవుతుందని అయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

స్వరాజ్యం లాభాలు శ్రీ జగజీవన్ రామ్‌తో అహార ధాన్యాల అధికోత్పత్తి పొందినకు గైకొనవలసిన చర్యలను గురించి చర్చించడానికి పద్నాలుగు మంది ముఖ్యమంత్రులు ఢిల్లీకి వచ్చినప్పుడు నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకు గైకొనవలసిన చర్యలను గురించి వారితో జరిపిన సంప్రదింపులని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు

కొన్నికొన్నిచోట్ల శిక్షణ పొందకపోయిన మొత్తంమీద దేశంలో పెద్ద చోట్ల చోటు ధరలు, చిల్లర ధరలు తప్పక తగ్గుముఖం

ఆగాషాహి ప్రయాణం చేసిన విమానంలో బాంబు ప్రేలుడు

ఇస్లామాబాద్ జూలై 6 (రాయిటర్) కరాచీ నుండి ఇస్లామాబాద్ వస్తున్న 707 బోయింగ్ విమానంలో సీటు కింద పెట్టిన బాంబు ఇటీవల గతంలో విమానం ఇస్లామాబాద్‌లో దిగిన అరగంటకు పేలినది

విమానంలో సుమారు 180 మంది ఉన్నారు కాని ఎవరికీ గాయాలు తగలలేదు ఈ పేలుడువల్ల విమానానికి ఒక పక్కన ఒక పెద్ద రంధ్రం పడింది.

పాకిస్తాన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఆగాషాహి త్రిలంక నుండి తిరిగివస్తూ ఇదే విమానంలో ప్రయాణం చేశారు

ఇండియా పరిణామాలపై కిసింజర్ వ్యాఖ్య

వాషింగ్టన్, జూలై 6 (రాయిటర్) తనరాజకీయ ప్రత్యర్థులపై భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తీసుకుంటున్న చర్యలపై నేడు వ్యాఖ్యానించడానికి అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్ నిరాకరించారు అమెరికా బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ విలేకరి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ అయన "ప్రభుత్వాల విధానాలకు మేము ప్రాధాన్యమిస్తామనే స్పష్టమైన విషయం" అని అన్నారు.

గణతంత్ర భారత ఇందిర అమెరికా పట్ల స్నేహపూర్వకమైన అభిప్రాయాలను వెల్లడిచేయడం తామగుర్తించామని భారత దేశాన్ని ప్రధానమైన రాజ్యంగా అమెరికా భావిస్తున్నదనీ అయన అన్నారు.

కాశ్మీర్‌లో తిరిగి నేషనల్ కాన్ఫరెన్స్ అవతరణ

శ్రీనగర్ జూలై 6 (పి.టి.ఐ) 1953లో షేక్ అబ్దుల్లా ఎత్తివేయబడ్డ తర్వాత తిరిగి అమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ నేడు తిరిగి అస్తిత్వంలోకి వచ్చింది.

కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా ముఖ్యాతిథిగా ఉండగా పైన్ పైన్ ప్రదేశ్ పతాకాన్ని ఎగురవేసి తిరిగి నేషనల్ కాన్ఫరెన్స్ ఎర్ర పతాకాన్ని ఎక్కించారు

స్టేట్ సెంట్రల్ కమిటీ, పతినిధులు 17వందల మంది నిండ్ల సమావేశమై ప్రధాన రచనపై నేషనల్ కాన్ఫరెన్స్ గా ఏర్పడటానికి ఏక గీవంగా నిర్ణయించారు.

కేరళ ముస్లింలీగ్ అధ్యక్షుని మృతి

కోజికోడ్, జూలై 6 (పి.టి.ఐ.) మంజేరిలో సనక్కాట్‌లోని తన స్వగృహంలో నేడు రాత్రి కేరళ ముస్లిం లీగ్ అధ్యక్షులు తంగల్ (56) మృతి చెందారు కొంతకాలంగా అయన వ్యాధిగ్రస్తులుగా ఉన్నారు నేడు అయన ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. అయనకు భార్య ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్ళున్నారు.

రిజర్వు బ్యాంకు డైరెక్టరు పదవికి దంత్‌వాలా రాజీనామా

బొంబాయి, జూలై 6 (యు ఎన్.ఐ) రిజర్వు బ్యాంకు డైరెక్టర్ల కేంద్రబోర్డు సభ్యుడుగా ప్రొఫెసర్ ఎం ఎల్. దంత్‌వాలా రాజీనామా చేశారు శ్రీ దంత్ వాలా కు ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త మూడేళ్ళ పాటు అయన రిజర్వు బ్యాంకు డైరెక్టరుగా ఉన్నారు.

ప్రపంచ ఆహార పథకం క్రింద ఇండియాకు 16కోట్లు సహాయం

న్యూఢిల్లీ, జూలై 6 (యు.ఎన్.ఐ) పదకొండు రాష్ట్రాలలో ప్రభుత్వం అమలు జరిపే పోషకాహార కార్యక్రమానికి సహాయకారిగా పదహారుకోట్ల రూపాయల విలువచేసే ఆహార సహాయం ప్రపంచ ఆహార పథకం క్రింద లభించబోతున్నది.

ప్రపంచ ఆహార కార్యక్రమం క్రింద లభించే ఈ సహాయాన్ని శిశువులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల తల్లుల సమాజంలోని అతి బలహీనుల జీవన ప్రమాణాన్ని పెంచడానికి వినియోగించుకుంటారు ఈ సహాయ పథకాన్ని సవ్యంగా అమలు అయేటట్లు చేసే నిమిత్తం ఉపసంచాలకుడు పాలేపేటలోని సమగ్ర శిశు అభివృద్ధి కార్యక్రమం, ఖమ్మం జిల్లా సమితి అభివృద్ధి కార్యక్రమం, ప్రపంచ ఆహార కార్యక్రమం ప్రతినిధి హెన్రీకాపేమన్ సంతకాలు చేశారు ఈ కార్యక్రమాన్ని అస్సాం బీహార్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఒరిస్సా, రాజస్థాన్, తమిళనాడు ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో అమలు పరుస్తారు

కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రప్రభుత్వాలు ప్రపంచ ఆహారకార్యక్రమం క్రింద లభించే సహాయానికి అవసరమైన పేవను సామగ్రిని, వస్తుసముదాయాన్ని రెండు కోట్ల 40లక్షల మేరకు సమకూర్చుతాయి.

కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రప్రభుత్వాలు ప్రపంచ ఆహారకార్యక్రమం క్రింద లభించే సహాయానికి అవసరమైన పేవను సామగ్రిని, వస్తుసముదాయాన్ని రెండు కోట్ల 40లక్షల మేరకు సమకూర్చుతాయి.

ఉద్యోగాలనుండి నిషిద్ధ సంస్థల సభ్యుల తొలగింపునకై సూచన

న్యూఢిల్లీ, జూలై 6 (యు ఎన్.ఐ) అనుమతులను ప్రభుత్వం నిషేధించిన అతివృష్టి నిరోధక సంస్థలతో సంబంధం ఉన్న కారందరిని ఉద్యోగాలనుండి తొలగించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ శశి భూషణ్ ప్రభుత్వానికి సూచించాడు

పోలీసు అతివృష్టి నిరోధక శక్తులతో పోరాడుచుండగా నూతన ఆర్థిక కార్యక్రమాన్ని అమలు చేయడంలోనూ ప్రభుత్వానికి తోడ్పడవలసి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి సంస్థల సభ్యులను తొలగించాలని ఆయన కోరారు.

మేరీడ్లెలర్ స్వదేశ ప్రయాణం

జంషెడ్‌పూర్, జూలై 6 బ్రిటిష్ పౌరసత్వంగల పత్రికలిస్ట్ నాయకురాలు తుమూర్ మేరీడ్లెలర్ నేడు రిలీఫ్‌మీద లండన్‌కు బయల్దేరారు.

స్థానిక అవసరపు సెషన్స్ జడ్జి కోర్టులో ఆమె పైగల కేసులను ఉపసంహరించిన తరువాత ఆమెను దేశంనుండి ఏపిష్కరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

బీహార్‌లో ఆరు వందల మంది అరెస్టు

పాట్నా, జూలై 6 పిటిఐ బీహార్ రాష్ట్రంలో అంతరంగికత దీక్షలు 4-వ అంతస్థుకు 800 మందిని నిర్బంధించబడినవి నిషేధించబడిన సంస్థల సభ్యులను కూడా అరెస్టుచేశారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలియచేశారు

భూసంస్కరణల సత్వర అమలుకై రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, జూలై 6 (యు. ఎన్. ఐ) యంత్రాంగాన్ని పటిష్టంచేసి భూసంస్కరణల అమలును తీవ్రతరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం కోరింది.

ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన నూతన ఆర్థిక కార్యక్రమంలో భూసంస్కరణల అమలుకు కీలక ప్రాధాన్యం కలదు.

1972లో ముఖ్యమంత్రుల సమావేశంలో నెలకొన్న నిర్ణయం మేరకు పెద్ద రాష్ట్రాలలో వ్యవసాయ భూములు గరిష్ఠ పరిమితి చట్టాలను పటిష్టపరచినప్పటికీ అమలు మాత్రం నుదురుకొనగా సాగుతున్నదని అధికార వర్గాల ద్వారా తెలిసింది. కొన్ని రాష్ట్రాలలో చట్టం అమలుకు సొంత తర్కాలు ప్రారంభమైనప్పటికీ కొందరు కోర్టులకు వెళ్ళి రిలీఫ్ ఏర్పరచడం దాటవేసే పద్ధతులకు కార్యక్రమం అమలుకు అవరోధం ఏర్పడింది. అయితే ఈ దాటాల ప్రభావం పరతుండా భూగరిష్ఠ పరిమితి చట్టాలను రద్దుచేయించడానికై ఇటీవలరాష్ట్రాలు గాన్ని సవరించాలి

భూసంస్కరణ చట్టాలు అమలు లేమిన తర్వాత రాష్ట్రాలన్నిటా కలిపి 15 లక్షల 82 వేల హెక్టార్ల మిగులు భూమి లభిస్తుందని అంచనా.

ప్రజలలో స్థైర్యాన్ని పెంచడానికి కృషి

నగర పోలీసు అధికారులకు ఐ.జి.పి. విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 6 (హెచ్.పి) నేడు అత్యవసర పరిస్థితిలో రాష్ట్రంలో శాంతిని పరిరక్షించడం కొరకు ప్రజలలో స్థైర్యాన్ని పెంచవలసిందిగా పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ రామచంద్రారెడ్డి అధికారులను కోరారు.

నేటి ఉదయం పోలీసుమహల్ మైదానంలో జరిగిన నగర పోలీసు అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రామచంద్రారెడ్డి అధికారులు తమ శక్తి సామర్థ్యాలను, మేధస్సు సమర్థవంతంగా వినియోగించి నేరాల నిరోధనలో విజయం సాధించాలని తద్వారా ప్రజలలో పోలీసు వ్యవస్థ పేరు ప్రతిష్ఠలను పెంపొందింపచేయాలని విజ్ఞప్తి చేశారు.

అధికారులు కేవలం ఆఫీసు కార్యక్రమాలకే తమ పూర్తి కాలాన్ని వినియోగించరాదని. పోలీసు సేవల నిర్వహణా సామర్థ్యాన్ని పెంచాలని. అయన కోరారు

ప్రజాసేవయే తమపరమావధిగా పోలీసు అధికారులు ఎంచుకొని పని చేయాలని అయన ఉద్బోధించారు.

ఈజిప్టుతో ఒప్పందంపై ఇజ్రాయెల్ నిర్ణయం మరోవారం వాయిదా

తెల్అవీవ్, జూలై 6 (ఎ పి) సినాయ్‌పై సంధిపత్రంలో ఒక అంగీకారానికి రావడానికి అమెరికా చేసిన ప్రతిపాదనలపై మరికొన్ని వివరణలు కావాలని ఇజ్రాయెల్ మంత్రివర్గం తన నిర్ణయాన్ని మరోవారం వాయిదా వేసింది

ఇజ్రాయెల్ ప్రధాని ఇట్జాక్ రాబిన్ అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ ఈ వారం యూరోపులో సమావేశమయ్యే అవకాశాన్ని గురించి ఇజ్రాయెల్ మంత్రివర్గం చర్చించింది.

కిసింజర్ అభ్యర్థన

అక్రోగ్రస్

సినాయ్ ఎడారిలో రాజకీయ ఒప్పందాన్ని ఉద్దేశించినదిగా ఈజిప్టు ఇవ్వవలసిన ప్రయోజనాలపై ఇజ్రాయెల్‌కు అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ నేడు వివరించారు ఇజ్రాయెల్ అమెరికా ఒప్పందంగా అయన తెలియచేశారు.

బస్సు ప్రమాదంలో 44 మంది విద్యార్థుల మృతి

రావల్పిండి, (పాకిస్తాన్) జూలై 6 (రాయిటర్) పంజాబ్ రాష్ట్రంలోని హైదరాబాదు నుండి వస్తున్న 60 మంది విద్యార్థులు ప్రయాణం చేస్తున్న ఒక బస్సు కొండపైనుండి వందమీటర్ల దిగువనున్న లోయలో పడిపోగా 44మంది విద్యార్థులు మరణించారు.

విద్యుచ్ఛక్తి వాడకంలో పొదుపు పాటించాలని తెలంగాణా ప్రజలకు

ఎల్లారెడ్డిపేట, జూలై 6 (యు ఎన్.ఐ) ఇంకొక రెండు మూడు సంవత్సరాల వరకు జాతీయ ప్రయోజనాల దృష్ట్యా విద్యుచ్ఛక్తి వాడకంలో పొదుపు పాటించాలని తెలంగాణా ప్రజలకు రాష్ట్రంలోని పరిశ్రమలకు కొన్ని నియమాలను పాటించక తప్పదని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ ఎన్. జాతారావు తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుచ్ఛక్తి వినియోగంలోకి కేవలం జాతీయ మైనదని, దానిని మూడుసంవత్సరాలలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనలో మిగులు జాతీయమైనదిగా తీర్చడం సమర్థతను సాధించగలమని అయన నిర్ణయిస్తున్నామని అయన అన్నారు.

పారిశ్రామికంగా ప్రాధాన్యత గా ఎర్పడబోయే యూనిట్లుగాని సమీప భవిష్యత్తులో విద్యుత్ కొరత ఏర్పడగలదని ఉదహరించవలసిన అవసరంలేదని శ్రీజాతారావు అన్నారు. కొత్తగా పరిశ్రమలను ఎర్పరచే పక్షంలో వారు తమ సరఫరా గురించి ఎప్పుడైతే విద్యుచ్ఛక్తిబోర్డుకు అడిగి తెలుసుకోవాలని అదేవిధంగా సలహా ఇస్తారు.

ఆంధ్రప్రదేశ్ బాగా పరిశ్రమల మంత్రి మాటి అధ్యక్షులు సంపి సీతారాం స్వామికి గతవారం ప్రకటన లేఖలో శ్రీ జాతారావు ఇట్టి పొదుపు చర్యలు తీసుకోవడం తప్పని గత్యంతరం లేదని గత వారం మధ్యభాగం నుండి పొదుపు చర్యలు తీసుకుంటే విద్యుత్ పరిగా లభించవచ్చును ఆంధ్ర ప్రదేశ్ తర్వాత విద్యుత్ కేంద్రాలపై ఎక్కువగా ఆధారపడవలసి వచ్చిందని తెలిపారు

విద్యుత్‌కొరత ఉండేటప్పుడు పరిశ్రమలకు విద్యుచ్ఛక్తినిరాదు పూర్తిగా తొలగించవలసిన పరిస్థితులు ఏర్పడవచ్చునని శ్రీ జాతారావు సలహా ఇచ్చారు.

మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి పరిస్థితి పొదుపు రాష్ట్రంతో పోల్చడంలేని ఆంధ్రదారి రద్దువడ్డతనిని సమర్థించడాన్ని అయన అంగీకరించారు. ఇప్పటికు సరిపోయినని పవర్ ఇన్ సర్వీస్ అయిన పెట్టుకుంటారు.

అదనపు వేతనాల డిపాజిట్లు మొదటి వాయిదాగా 6 కోట్లు తిరిగి చెల్లింపునకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూలై 6 (యు.ఎన్.ఐ) అదనపు వేతనాల నిర్బంధ డిపాజిట్ల పథకం 1974 క్రింద అదనపు వేతనాల నుండి మినహాయించిన మొత్తాలలో మొదటి వాయిదాను తిరిగిచెల్లించడానికై కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ కార్యాలయం అంతరాన్ని సన్నద్ధం చేశారు

కనీసరేనుండి నిర్బంధదడపాజిట్లు తిరిగి చెల్లింపు ప్రారంభం కానున్నదన్న దృష్ట్యా మొదటివాయిదాగా సుమారు 6కోట్లు చెల్లించడం జరుగుతుంది. ఈ డిపాజిట్లపై 12 పాయింట్ 5 శాతం వొత్తున వడ్డీ కూడా చెల్లిస్తారు.

సంస్థల యాజమాన్యాలు తమస్వంతంగా పథకాన్ని డిపాజిట్ తిరిగి చెల్లింపునకై సరియైన దరఖాస్తు పారిశ్రామికంద్వారా కార్మికులకు పాలియ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ సమర్పించవలసియుంటుంది. ఇందుకు దరఖాస్తు చేసిన విధానాలు, నిబంధనలను సంస్థల యాజమాన్యాలకు పంపనట్లు అధికార ప్రకటన తెలియజేసింది.

వివిధసంస్థల ఉద్యోగులు తమ డిపాజిట్ల మొదటివాయిదా చెల్లింపును కోరుకుంటూ డిపాజిట్లను అలాగే కొనసాగిస్తు కాలపరిమితి పొడిగించుకొనే అవకాశం ఉన్నది.

అదనపు వేతనాలు అదనపు చెల్లింపు పథకం మొత్తాలలో నిర్బంధ డిపాజిట్ల పథకం ద్వారా ప్రావిడెంట్ ఫండ్ సంస్థలో సుమారు 156 కోట్ల రూపాయలు ఇప్పటికే అయి అయింది దేశంలోని సుమారు 47.417 సంస్థలు ఈ నిర్బంధ డిపాజిట్ల పథకం కింద చెల్లించవలసి ఉండగా 22,629 సంస్థలు మాత్రం అదనపు వేతనాలు అదనపు చెల్లింపు పథకం కింద చెల్లించవలసి ఉన్నట్లు తెలియచేశారు.

గంగానదికి వరదలు

సమస్తిపూర్ జూలై 6 (హెచ్ స) గంగానదిలో నిలకడగా ప్రమాదస్థాయి దాటి మొహియుద్దీనగర్ బ్లాకులోని అనేక గ్రామాలలో ప్రవేశించడమే కాక రెండువేల ఎకరాలలోగల పంట నీట మునిగిపోయింది

సులాన్‌పూర్ పతిసియా జాజీగర్, హసనిపూర్ రజౌలీ, సిండ్‌గోల్వా జరే, మొదలైన గ్రామాలలో పంట నీటిపాలైంది

సులాన్‌పూర్ పంటాయితీలోని బిందోత్ గ్రామం యావత్తు నీట మునిగిపోయింది

గంగానదికి ఉపనదులలోగల గ్రామాలు కూడా వరద ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వచ్చేటట్టుంది

కలకత్తా హైదరాబాద్ మద్రాస్ విమాన సర్వీసు రద్దు

మద్రాస్ జూలై 6 (పి.టి.ఐ) కలకత్తా మద్రాస్ మధ్య, హైదరాబాద్ మీదుగా నడిచే ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమాన సర్వీసును నేడు రద్దుచేశారు.

ఎమర్జెన్సీ పోవడంవల్ల మద్రాస్ విమాన శయానికి ఉదయం పదిగంటలకు బదులు సమయాన్ని తెరవవలసిన ఈ సర్వీసును నేడు చేశారని ఎయిర్‌లైన్స్ ప్రతినిధి తెలిపారు

ఉద్యోగులు నిరసన

జంషెడ్‌పూర్, జూలై 6 టిస్కో ఉద్యోగులు తమ డిమాండ్ మొదటివారంలో తెల్పుతూ డిపాజిట్ల పథకం కింద ప్రావిడెంట్ ఫండ్ సంస్థలో సుమారు 156 కోట్ల రూపాయలు ఇప్పటికే అయి అయింది దేశంలోని సుమారు 47.417 సంస్థలు ఈ నిర్బంధ డిపాజిట్ల పథకం కింద చెల్లించవలసి ఉండగా 22,629 సంస్థలు మాత్రం అదనపు వేతనాలు అదనపు చెల్లింపు పథకం కింద చెల్లించవలసి ఉన్నట్లు తెలియచేశారు.

గొప్ప బహుమతులు!
ఉచితం
రు. 15-/ప్ర ప్రతి కొనుగోలుపై
ఒక అందమైన బహుమతి!
అద్భుతమైన చీరెలు, సూటింగులు, షర్టింగులు, డ్రెస్ మెటీరియల్స్, గార్మెంట్లు, దుప్పట్లు, టవళ్ళు వగైరావంటి అద్భుతమైన శ్రేణినుండి ఎంపిక చేసుకోండి! అన్నీ అత్యంత స్వల్ప ధరలకు లభిస్తాయి! మరియు అందమైన బహుమతి గెలుపొందండి!
ఈ "ఉచిత బహుమతి" అవకాశం బహుమతులున్నంతవరకే!
చెలారామ్
అబిడ్‌రోడ్, హైదరాబాద్. ఫోను: 45117
ఎం. జి. రోడ్, సికింద్రాబాద్. ఫోను: 74161

చెలిమువద్ద వజ్రాలు లభించే సూచన

తలకొండ జూలై 6 (యు. ఎన్. ఐ)

కృష్ణా జిల్లాలోనూ, మధ్యప్రదేశ్‌లోని పన్నాలోనూ కొండ ప్రాంతాలలో కొత్తగా పనిగొన్న దారులలో 'కాపెమూర్' వంటి అత్యంత విలువైన వజ్రాలు లభించే సూచన ఉన్నట్లు జియాలాజికల్ సర్వే డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్. సేన్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో చెలిమ వద్ద కనుగొన్న కింబర్లయిట్ రేణువులో మేలురకం వజ్రాలు లభించే సూచనలున్నాయని పన్నా వజ్రాల గనుల శిక్షణ కేంద్రంలో శిక్షణకనుగొన్న అగ్ని పర్వత దారులో కూడా అత్యుత్తమ రకపు వజ్రాలు లభించే సూచనలున్నాయని ఆయన చెప్పారు.

భీమగల్‌లో సబ్-తహసీలు ఏర్పడే సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జూలై 6

అర్మూరు తాలూకా జిల్లాలో అత్యంత పెద్దదైన భీమగల్ బాకులోని గ్రామాలు బాలా వెనుకబడినవి. నిజాంకాలంలో ఈ ప్రాంతం జాగీరులో ఉండేది. ఏలాంటి అభివృద్ధి కార్యక్రమములు అప్పట్లో ప్రభుత్వం చేపట్టనందున అన్ని విధాలా ఈ ప్రాంతం వెనుకబడిపోయింది. దీనికితోడు తాలూకా కేంద్రమైన అర్మూరు 40 కిలో మీటర్ల దూరాన ఉంది. ప్రతి చిన్న పెద్ద ప్రభుత్వ పనులకు ఈ ప్రాంత ప్రజలు అర్మూరు వెళ్ళవలసి వస్తుంది. అర్థకంగానూ కూడా నష్టపడటం జరుగుతున్నది. ప్రభుత్వ అధికారులుకూడా భీమగల్ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు సరిగా లేనందువల్ల బాలా తక్కువగా పర్యటిస్తారు.

భీమగల్ బ్లాకు అభివృద్ధికై భీమగల్ ముఖ్య కేంద్రంగా సబ్-తహసీలును ఏర్పాటుచేయాలని ప్రజానాయకులు ప్రభుత్వానికి పెక్కుమారులు వినతిచేయడం కూడా జరిగింది.

నిజామాబాదు తాలూకాలోని సిర్నాపల్లి రిజర్వ్యూ స్టర్కిలను కలుపుకుని భీమగల్ సబ్-తాలూకాగా త్వరలో ఏర్పాటుచేయుటకు ప్రభుత్వం తరఫున చర్యలు గైకొనడం జరుగుచున్నది తెలిసింది.

మిరియాల విత్తనాల సరఫరాకై రాష్ట్రంలో తోటల పెంపకం

కోకాడ్, జూలై 6 (యు ఎన్.ఐ)

అధికదాలువదినిచ్చే మిరియాల మొక్కలు అంట్లుపంపి కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, గోవా, అండమాన్‌లలో తోటలు పెంచడానికి ఉద్దేశించిన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని ఈ తోటలనుండి ఇతరులకు మేలు రకం విత్తనాలు సరఫరా చేస్తారని మసాలా దినుసుల అభివృద్ధి డైరెక్టరేట్ ప్రధానాధికారి డాక్టర్ సి. కె. జాకబ్ తెలియజేశారు. ఈ పథకానికి ఐదులక్షల 10 వేలు వ్యయమవుతాయి

మెహిదీపట్నం నుండి బేగంపేట పబ్లిక్ స్కూలుకు కొత్త బస్సు

హైదరాబాద్, జూలై 6

ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ జూలై 7వ తేదీనుండి విద్యార్థుల సౌకర్యాల కోసం మెహిదీపట్నంనుండి బేగంపేట పబ్లిక్ స్కూల్‌కు ప్రత్యేక బస్సు నడుపుతుంది.

ఈ బస్ మెహిదీపట్నంనుండి ఉదయం 8.50 గంటలకు బయలుదేరుతుంది. సాయంత్రం 4-10 గంటలకు బేగంపేట పబ్లిక్ స్కూల్‌నుండి తిరిగి వస్తుంది.

ఉజ్జయినిలో ఆరు వార పత్రికల డిక్లరేషన్ రద్దు

ఉజ్జయిని, జూలై 6 (పి.టి.ఐ)

ఉజ్జయినినుండి వెలువడే ఆరు వార పత్రికల డిక్లరేషన్‌ను జిల్లా మేజిస్ట్రేట్ రద్దుచేసినట్లు ఒక అధికార ప్రకటనలో తెలిపారు

వార్తా పత్రికలు, పుస్తకాల రిజిస్ట్రేషన్ చట్టాన్ని సరిగా పాటించకపోవడం, నిర్ణీత సమయానికి వెలువడకపోవడం వల్ల ఈ డిక్లరేషన్ రద్దుచేసారని ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ యేడాదినాలుగుకోట్ల చెట్లు నాటించడానికై గుజరాత్ నిర్ణయం

బరోడా జూలై 6 (యు ఎస్ ఐ)

వనమహోత్సవ కార్యక్రమాలలో భాగంగా గుజరాత్‌లో ఈ సంవత్సరం నాలుగుకోట్ల చెట్లు నాటించడానికై ప్రభుత్వం నిర్ణయం గైకొన్నదని రాష్ట్ర అటవీ, మత్స్యశాఖల మంత్రి శ్రీ మోహన్‌సింగ్ రాణా నిన్న ప్రకటించారు.

ఇక్కడకు 130 కిలో మీటర్ల దూరాన గల పన్వాడ గ్రామంలో ఏర్పాటుచేయబడిన ఒక సభలో మాట్లాడుతూ ఆయన పై నిర్ణయం ప్రకటించారు.

ధరలను అదుపులో పెట్టడానికి కిరోసిన్ పర్మిట్లు సుముఖత

సికింద్రాబాద్, జూలై 6

దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించగానే ఆర్. ఎస్. ఎస్. తో సహా 26 సంస్థలను నిషేధించినట్లు జిల్లా నగరాలకరోసిన్ లోకు వ్యాపారస్థుల సంఘం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది

ధరలను అదుపులో పెట్టడానికి ప్రధాని శ్రీమతి గాంధీకి తమ పూర్తి సహకారం అందించగలమని ఈ సంఘం తెలియజేసింది.

పశువుల కోసం జైనుల ఆసుపత్రి

అలహాబాదు, జూలై 6

పశువులు ప్రత్యేకంగా ఒక ఆస్పత్రి స్థాపించడానికి ఇక్కడ జరిగిన జైనమహాసభ నిర్ణయించింది.

అలహాబాదులో నేడు ఇక్కడ మహావీరుని నిర్వాణ మహోత్సవ సందర్భంగా జరిగిన మహాసభలో జైనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అలహాబాదులో అఖిలభారత జైన సాహిత్య పరిశోధన కేంద్రం స్థాపించడానికి గూడా సభ నిర్ణయించింది.

దొంగిలించిన రాగితీగ పోలీసుల స్వాధీనం

కాకినాడ, జూలై 6

ఇక్కడ మంగళ్ళు అనే ఆమె ఇంట్లో బదులేల రూపాయల విలువగల రాగితీగ పోలీసులకు దొరికింది. ఆమెను పోలీసులు అరెస్టుచేశారు.

పోలీసులు జరిపిన మరొక దాడిలో సింగరేణి కాలరీస్‌కు చెందినదనబడే పాతిక రూపాయల ఇనుపసామాగి ఏటుబడిందని ఈ సందర్భంగా ఏడుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు

అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. కె. రావు ప్యాసేజీలలో పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ తిరుపతిరెడ్డి, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. దాలయ్య ఈ దాడులు నిర్వహించారు.

సమగ్ర పోచంపాడు ప్రాజెక్టుపై హుజూరాబాద్ సమితి తీర్మానం

హుజూరాబాద్, జూలై 6

సమగ్ర పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయుటకు చర్యలు గైకొనాలని ఉద్యాన రిటయర్డ్ తెలంగాణ ప్రజలకు నీటి సౌకర్యం కలుగుతుందని ముఖ్యంగా వరంగల్ వాసులకు మంచినీటి కొరత తీరుతుందని కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ కె. కాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇల్లందుకుంట గ్రామంలో జరిగినసమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విభజితి అంతర్జాతీయ దృష్టికోణం నుండైనా లేదా ప్రపంచ బ్యాంకు నుండైనా రుణం తీసుకోవలని ఆయన సూచించారు

ఈ విషయంలో సమితి ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లు ఆయన తెలిపారు.

పోలీసులతో రెండు చోట్ల నక్సలైట్ల ఘర్షణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6

గత రాత్రి గుంటూరు జిల్లాలోను, ఖమ్మం జిల్లాలోను పోలీసులతో జరిగిన రెండు ఘర్షణలలో ఇద్దరు నక్సలైట్లు మరణించారు.

గుంటూరు జిల్లా కోటపరం గ్రామంలో నరసింహస్వామి కొండపై దాక్కున్న 15 మంది నక్సలైట్లకు పోలీసులకు నిన్న రాత్రి జరిగిన సంఘర్షణలో ఒక నక్సలైటు మరణించాడు. ఇద్దరు పోలీసు అధికారులు గాయపడారు

చిట్టిగల్ గ్రామంపై దాడి చేయనున్నారన్న సమాచారం అందినందున పోలీసులు వారి స్థావరంపై దాడి జరుపగా నక్సలైటు పోలీసులపై రాళ్ళు బాంబులు విసిరారు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పులలో ఆ ముఠాలో ఒకవ్యక్తి మరణించాడు మిగిలిన వారు పారిపోయారు.

ఖమ్మం జిల్లా జగన్నాథపురంపద్ద నేటి తెల్లవారుజామున నక్సలైట్లకు పోలీసులకు జరిగిన సంఘర్షణలో దళం నాయకుడు ధర్మన్న అనే కార్మికుడు మరణించాడు ఈ ముఠాలో మిగిలిన ముగ్గురు పారిపోయారు

ఖమ్మం జిల్లా చెరుకుపల్లి గ్రామంపై దాడి చేయనున్నారన్న సమాచారం అందుకుని పోలీసులు ఈ తెల్లవారుజామున 3-4 గంటలమధ్య జగన్నాథపురం మామిడితోట వద్ద కాపు వేసారు. నక్సలైట్లు జరిపిన తుపాకి కాల్పులకు పోలీసులు జరిపిన ఎదురు కాల్పులలో దళం నాయకుడు ధర్మన్న మరణించాడు. మిగిలిన వారు పారిపోయారు.

చెరుకుపల్లి కేసులో మరొకరి అరెస్టు

గుంటూరు జూలై 6 (పి.టి.ఐ)

గుంటూరు జిల్లాలోని చెరుకుపల్లిపై గత మేలో జరిగిన నక్సలైట్ దాడి సందర్భంగా ఛంత కాలంగా పరుగుతున్న రిగడగడ శాస్త్రులను పోలీసులు నిన్న అరెస్టు చేశారు

రేపల్లెబస్‌స్టాండ్ వద్ద రామ నగర్ ఇన్స్పెక్టర్ అచ్యుత రామయ్య అరెస్టు చేశారు. అరెస్టు చేసినప్పుడు రామయ్యవద్ద ఒక దేశవాళీ తుపాకి, కొంత మందుగుండు సామగ్రి లభించింది

చెరుకుపల్లి పోలీసు స్టేషన్‌పై మే 21 న నక్సలిట్టు దాడిచేసి ఆయుధాలు దోచుకొని వెళ్ళిన పదితుపాకులను సీజ్ అన్వేషణ తర్వాత స్వాధీనం చేసుకొనగలిగారు ఈ సందర్భంగా ఇంతకు పూర్వం ఇద్దరిని అరెస్టు చేశారు.

రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఎన్నికలు

హైదరాబాద్, జూలై 6

నేడు ఇదియం ఇక్కడ జరిగిన రాష్ట్ర సంగీత నాటక అకాడమీ కార్యవర్గ సమావేశంలో శ్రీ కె. వి. సుబ్బారావును ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. కృష్ణమాచారిని సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు

దగుమాటి పేర్కొన్నట్టుగా వివిధ విభాగాలకు సంబంధించిఎడు స్థాయీ సంఘాలను కూడా ఎన్నుకున్నారు

నాటకం

శ్రీమతి జమునాదేవమణాంపాలు ఉపాధ్యక్షులు, శ్రీ పీసపాటి నరసింహమూర్తి, శ్రీ ఎస్. ఎ. బాబూరావు, శ్రీ టి. గురురాజ రెడ్డి, శ్రీ లంక సుందరరామశాస్త్రి.

సంగీతం

శ్రీ ఎం. ఎస్. పద్మారావు ఉపాధ్యక్షులు శ్రీ టి. భావనారాయణ, శ్రీ డి. వసుపతి శ్రీ సి. ఎస్. శ్రీనివాసరావు, శ్రీ ఇ. ఎస్. పురుషోత్తమన్.

నృత్యం

శ్రీ నటరాజ రామకృష్ణ (ఉపాధ్యక్షులు) శ్రీ కోడూరి నరసింహారావు, శ్రీ బి. ఇంద్రసేనారెడ్డి శ్రీ జి. ఎస్. ఆర్. అంజనేయులు, శ్రీ సి. ఎస్. జ్ఞానేశ్వరరావు ఇతరకళ.

జానపద కళారూపాలు

శ్రీమతి ఏ. అనసూయాదేవి ఉపాధ్యక్షులు శ్రీ డి. ఎ. నారాయణ, శ్రీ ఏ. విశ్వనాథ భాగవతార్, శ్రీ గోపాల్ రాజబట్ శ్రీ ఏ. మనోహర్.

శిక్షణ, పరిశోధన, ప్రచురణ

డాక్టర్ సి. నారాయణరెడ్డి ఉపాధ్యక్షులు, శ్రీ పి. గోవిందచౌదరి, శ్రీ ఎం. నాగభూషణశర్మ, శ్రీ కె. శేషగిరిరావు, శ్రీ గంధమేళ్ళ రామమూర్తి.

ఆర్థిక వనరులు

శాసన సభ్యుడు శ్రీ పంతం పద్మనాభం (ఉపాధ్యక్షులు), శ్రీ జె. భాపురెడ్డి, శ్రీ కె. రామస్వామి అయ్యంగార్, శ్రీ ఆర్. దిలీప్‌సింగ్, శ్రీమతి బిల్కిస్ అలావుద్దీన్.

ప్రచారం, పౌర సంబంధాలు

పార్లమెంట్ సభ్యుడు శ్రీ కోట చెన్నయ్య (ఉపాధ్యక్షులు), విధాన పరిషత్ సభ్యుడు శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్, శ్రీమతి శారదా పాణ్ రావు, శాసన సభ్యురాలు శ్రీమతి ఎన్. సుమిత్రాదేవి, శ్రీ విడియాల దంత్రి శేఖరరావు.

ఒరిస్సాలో 65 మంది నిర్బంధం

భువనేశ్వర్, జూలై 6

ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద ఒరిస్సా రాష్ట్రంలో ఇంతవరకు 46మందిని భారత రక్షణ నిబంధనల చట్టం క్రింద 19 మందిని అరెస్టుచేసినట్లు ఏడిలో విశేషించబడిన సంస్థల వ్యక్తులు కూడా ఉన్నారని అధికార ప్రతినిధి చెప్పారు.

పంచాంగం

సోమవారం, జూలై 7

సర్వజిత్తు సౌమ్యదిపూన రాక్షసనామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల త్రయోదశి మధ్యాహ్నం గం. 1-22 నిముల వరకు తదుపరి చతుర్థశి రోహిణి ఉదయం గం. 6.55 నిముల వరకు తర్వాత మృగశిర పర్యంతం మధ్యాహ్నం గం. 12-21 నిముల నుండి గం. 1.54 నిముల వరకు.

ఉదయ మధ్యాహ్న సమయములు కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ పదవీప్రాప్తి మరియు, గృహప్రవేశమందు మార్పులూ, శుభము

మధ్యాహ్న సాయంసమయములు క్రీడా రంగ సంబంధ నిర్ణయములకూ, ఇతరరంగ సభలకూ శుభము కాదు

వ్యాపారరంగంలో పెండ్ల సంబంధములు. సాంకేతిక, విద్యా సంబంధమైన సూచనలు. నూనెలు, పూలు గింజలు ధాన్యాలు పెట్టుబడి, ఇనుపపని ధర పెరుగును.

అంగోలా ఇండియన్లను వెనుకబడిన వర్గాలుగా పరిగణన మంచిదికాదు

పార్లమెంట్ సభ్యుడు ఫ్రాంక్ ఆంథోని వివరణ

మద్రాసు, జూలై 6 (యు.ఎన్.ఐ)

ఆంగ్లో ఇండియన్లను వెనుకబడిన వర్గాల జాబితాలో చేర్చాలన్న వాదన నుండియే అదనపు, దీనివల్ల మనస్థాయిని మనమే దిగజార్చుకోవడం అవుతుందని అధికార భాషా ఆంగ్లో ఇండియన్ సంఘం అధ్యక్షులు, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోని అన్నారు

ఆంగ్లో ఇండియన్లను వెనుకబడిన వర్గాల జాబితాలో చేర్చాలని దక్షిణాదిలోని కొందరు తీసుకుంటున్నారు అయన పత్రికా సమావేశంలో పాల్గొంటూ అన్నారు

ఆంగ్లో ఇండియన్ సంఘం తమిళనాడు రాష్ట్రమండలి నిన్న ఇచ్చిన విజ్ఞాపనలో ప్రసంగిస్తూ అయన సంఘంనుండి బహిష్కరించబడిన కొందరు అసంతృప్తవాదులు సంఘ కార్యాలయం అధ్యక్షులు తాలూకుకొని తీవ్ర వయస్సాలదేని పనిచేయలేని వారు ఉండిమాండను లేవనెత్తారని విమర్శించారు

1961లో కేరళలో కొందరు తమనెత్తిన వాదనను తిరిగి ఇప్పుడు వినిపిస్తున్నారని అయన విమర్శించారు.

ఒక వేళ ఆంగ్లో ఇండియన్లకు వెనుకపడిన వర్గాల జాబితాలో చేర్చదగుంటూ జరిగే పక్షంలో ఇండియన్ క్రిస్టియన్ కమ్యూనిటీలో అగి తక్కువ వర్గంగా పరిగణిస్తారని దీనివల్ల ప్రయోజనం ఏమీ ఉండబోగా మన స్థాయిని మనమే దిగజార్చుకోవడం, నిష్ఠాన్ని కోరి తమ్మకోవడమే అవుతుందని శ్రీ ఆంథోని పేర్కొన్నారు.

దేశంలో ఆంగ్లో ఇండియన్లు చాలా తక్కువ మంది ఉన్నందువల్ల, వీరిని ఈ జాబితాలో చేర్చి పక్షంలో రిజర్వేషన్ కింద వీరికి పదేళ్ళకు ఒక ఉద్యోగం వస్తుందని ఆయన అన్నారు.

ఆంగ్లో ఇండియన్లలో కూడా నిరుద్యోగ సమస్య ప్రాపించి ఉంది. అయితే ఈనాడు దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలో ఇది ఒక భాగమే అని అయన అన్నారు.

విశాఖపట్నంలో నిఘావిభాగం దాడులు

విశాఖపట్నం, జూలై 6

ఈరోజు ఇక్కడ సివిల్‌సప్లయిశాఖ నిఘావిభాగం మూడు సైకిల్ షాపులమీద దాడిజరిపి 14,000 రూపాయల విలువగల సైకిల్ విడ్లు, ట్యూబ్‌లు రికార్డుచేసి స్వాధీనం చేసుకొన్నది

పోలీసు ఇన్‌స్పెక్టర్ డి. రామారావు పర్యవేక్షణలో ఈదాడులు జరిగింది. ఈషాపులు ధరల పట్టికను ప్రదర్శించక విడ్లు ట్యూబులు మొదలయినవి అధిక ధరలకు అమ్ముతున్నందువల్ల పోలీసులు ఈ చర్య తీసుకున్నారు.

పరిశ్రమలు అభివృద్ధికి అవకాశాలు పెరుగు

సూర్యాపేట, జూలై 6 (హిస)

ఒకవైపు పర్వతశ్రేణులు మరొకవైపు ఉన్న ముందుగానే తరువాతనే దేశమంతటా రైతులు ఇలా పొలాలు సారు ప్రారంభించారు. దానికోసం అధికారులు రైతులకు గాను ప్రదర్శన రైతులను ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఇతరత్రా సరఫరా చేయడంతో రైతులకు మరింత ఉత్సాహం కలిగించింది

దాదాపు అన్ని రాష్ట్రాలలో ఇదే పరిస్థితి. వాతావరణ, శాస్త్రజ్ఞులు కూడా అననుకూలమైన ఋతుగానాలకు దగ్గర ఈ వర్షాకాలం సక్రమంగా సాగిపోతుందని భావిస్తున్నారు

అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, ఇతర లక్ష్యం రూపాలు, ఎరువులు, క్రిమినాశని మందులు సరఫరా ఈ ఏడాది ఇంతవరకూ పుష్కలంగా ఉన్నది

ఈ పోకడ పాకడమైన వాతావరణాన్ని అనుసరించి కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి ఈ జగజీవన్‌రామ్ ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో రేపు చర్చలు ప్రారంభిస్తున్నారు. ఆయా రాష్ట్రాల సాంవత్సరిక ఉత్పాదనా ప్రణాళికలు ఈ చర్చలలో చర్చనీయాంశాలు కాగలవు

ప్రతిరాష్ట్రానికి అనేక సమస్యలున్నా అందరికీ సాధారణమైన సమస్య అధిక దిగుబడినిచ్చే విత్తనాల దాదాపు. దీనికి తగినట్లుగా ఎరువులు, మందులు సరఫరా చేయాలి

మామూలుగా అన్ని రాష్ట్రాలలో జూన్ నెలాఖరుకు అక్కడక్కడ జూలై ఆఖరుకు మొక్కజొన్న పూర్తి అవుతాయి. ఈ పద్ధతిలో సాగుచేసే పరిస్థితులు 4 నెలలలో చేతికందుతాయి అయితే అధిక దిగుబడినిచ్చే పరివంగడాలకు 145రోజులు జీవనం సమయం కావాలి. అందే సుమారు నవంబరు 15 పొడవాటి కంకిగా విడుదల రావు. ఈ కారణంగా రైతులు అధిక దిగుబడినిచ్చే పరివంగడాల సాగుపట్ల విముఖత ప్రదర్శిస్తున్నారు.

ఈ సమస్యను అధిగమించడానికి రైతులకు చిన్నతరహా నీటి వనరుల నుండి మొక్కజొన్న సమయానికి నీరు సరఫరా చేయవలసిందని కేంద్ర వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

కాలువ కింద భూములకు జూన్ 26న నీరు విడుదల చేయాలనే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వాలు లోగడే అంగీకరించాయి

దేశంలో సరి పరి మిలయన హెక్టార్లలో సాగు అవుతున్నది. ఖరీఫ్ పరి సాగుకు దాదాపు 45 శాతం ఎరువులు వినియోగిస్తున్నారు. రబీపంట సాగుకు 55 శాతం ఎరువులు వినియోగిస్తారు

దాదాపు అన్ని రాష్ట్రాలలో వర్షాలు సాధారణంగా ఉన్నా పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలలో వర్షపాతం లోటుగా ఉంది. బీహార్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

గుజరాత్ సౌరాష్ట్రలలో 54 శాతం, తమిళనాడులో 51 శాతం వర్షం కురిసింది

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో వర్షం తెప్పుకోలేదగినంత పడలేదు. కోస్తా ప్రాంతాలలో సంతృప్తికరంగా ఉంది.

ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఒరిస్సాముఖ్యమంత్రులు శ్రీ జగజీవన్‌రామ్‌తో లేపు చర్చలు జరుపుతారు రాజస్థాన్, గుజరాత్ మహారాష్ట్ర ముఖ్యమంత్రులు మంగళవారంనాడు, బీహార్ పశ్చిమ బెంగాల్, హరియానా, మధ్యప్రదేశ్ మంత్రులు బుధవారం నాడు, మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ముఖ్యమంత్రులు గురువారంనాడు హిమాచల్ ప్రదేశ్ కేరళ ముఖ్యమంత్రులు ప్రధానమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌తో చర్చలు జరుపుతారు

జాతీయ ప్రయోజనాన్ని పత్రికలు విస్మరిస్తున్నట్టు ప్రధానమంత్రి విమర్శ

న్యూఢిల్లీ, జూలై 6 (పి.టి.ఐ)

దేశంలో కొన్ని పత్రికలు జాతీయ ప్రయోజనాల గురించి బాగా పట్టించుకోవడం లేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న తనను కలుసుకొన్న జాతీయ జర్నలిస్టుల సంఘం ప్రతినిధులతో అన్నారు

బాధ్యత విస్మరించిన వ్యవహారం ద్వారా కొన్ని పత్రికలు జాతి స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని అమె అన్నారు దేశం వివిధ రంగాలలో సాధించిన ప్రగతిని కూడా ఈ పత్రికలు కించపరుస్తున్నాయని అమె అన్నారు

విమర్శ స్వేచ్ఛారాలేదుకాని, విమర్శించే తీరు ఆరోగ్యకరంగా ఉండరాదని అమె అన్నారు. పత్రికలకు స్వచ్ఛందమైన క్రమశిక్షణ అవసరమని ఆమె నొక్కి చెప్పారు.

పత్రికలు సాగిస్తున్న విద్వేష ప్రచారం గురించి ముఖ్యంగా గత ఏడాదిగా సాగిన ప్రచారం గురించి ప్రస్తావిస్తూ ఈ ప్రచారం చేస్తున్న వారికి ప్రజాస్వామ్యమంటే నిర్దుష్టమైన అవగాహన లేదని అమె అన్నారు. తమకుగల స్వేచ్ఛను వీరు ప్రజాస్వామ్యం పేర దుర్వినియోగపరుస్తూ వచ్చారని ఆమె అన్నారు. బాధ్యతతో పని చేయాలని వారికి అమె సూచించారు.

ప్రధానిని కలుసుకొన్న జాతీయ జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు ముందుగా జార్జిలను సెన్సార్ చేసే పద్ధతిని స్వస్తి జప్తు పత్రికలు తమకు తాముగా నియమ నిబంధనలను అవలంబించి వాటిలను పరుచుకునే స్వచ్ఛంద సెన్సార్ షిప్ పద్ధతిని ఏర్పాటు చేయాలని ప్రధానికి సూచించారు. ఇందునిమిత్తం దేశ రక్షణ చట్టం, ఇతర చట్టాలలో నియమాలకు భంగకరమైన అంశాలను గురించి నిర్ణయించేందుకు జర్నలిస్టుల సంస్థలు పత్రికల యజమానుల ప్రతినిధులతోనూ, ప్రభుత్వాధికారులతోనూ పత్రికా వ్యవహారాల సంప్రదింపుల కమిటీ నొకదానిని ఏర్పాటు చేయాలని వారు సూచించారు

సెన్సార్‌షిప్ విధించిన కారణంగా వార్తలు అగ్గడాన్ని నాకుగాతిసుకొని కొంత మంది పత్రికల యజమానులు జర్నలిస్టులను ఉద్యోగాల నుండి తొంగిరగవచ్చునని ఈ సమస్యను వింటనే పరిశీలించాలనీవారు ప్రధానిని కోరారు.

ఈ ప్రతినిధివర్గంలో జాతీయ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పృథ్వీచంద్రవర్మతోసహా శ్రీయుతులు ఎన్. కె. త్రికా, కె. ఎన్. మాలిక్, కమలేశ్ ఎన్. కె. దాస్, ఆర్. ప్రభు ఉన్నారు.

తెలుగు సినిమా పరిశ్రమ మూతపడే ప్రమాదం

ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని

నిర్మాతల సంఘం అధ్యక్షుని అభ్యర్థన

మద్రాసు జూలై 6 (యు. ఎన్. ఐ)

ఆర్థికమైన ఒత్తిడివల్ల తెలుగు చలనచిత్ర పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభానికి గురిఅయినది. పరిశ్రమమొత్తంగా మూతపడే పరిస్థితులుఏర్పడ్డాయని తెలుగు చిత్ర నిర్మాతల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. వి. ఎస్. రాజు నేడొక ప్రకటనలో తెలియజేశారు

ఈ సంక్షోభ పరిస్థితి ఇలాగే కొనసాగినట్లయితే త్వరలోనే పరిశ్రమ మూతపడిపోతుందని ఆయన అన్నారు

అత్యాధికమైన చిత్ర నిర్మాణవ్యయం, విపరీతంగా పెరిగిన నిర్వహణవ్యయం, విడుదలైన చిత్రాలలో అత్యాధికశాతం ప్రేక్షకాదరణ లేకపోవడం ఈ సంక్షోభ పరిస్థితి కారణమని ఆయన అన్నారు.

సాధారణ విడుదలయ్యే సుమారు 70తెలుగు చిత్రాలలో మూడవవంతు వర్ణచిత్రాలనీ, 10శాతం చిత్రాలు కూడా పెట్టుబడిని తిరిగి రాబట్టుకోలేక పోతున్నాయని ఆయన అన్నారు.

నిర్మాణం దాదాపు పూర్తి అయినవి, నిర్మాణం పూర్తయితే విడుదలకు సిద్ధంగా ఉన్నవి దాదాపు 40 చిత్రాల నిధుల కొరత వల్ల ఏడాది నుండి లేక ఆరునెలల నుండి నిర్మాణం స్థంభించిపోయి ఉన్నాయనీ, అంతేకాక ఈ సంవత్సరం కొద్ది సేపట్లతో మాత్రమే తొలిచిత్రాలు నిర్మాణం పొందబడుతున్నాయని ఆయన తెలియజేశారు.

హైదరాబాదులోని ఒకే ఒక స్టుడియో మూతబడాలనుకోవడం వల్ల ఇటువంటి నే మూతపడుతుందనీ ఆయన చెప్పారు.

ఈ పరిస్థితి దృష్ట్యా పరిశ్రమ మూతపడకుండా ప్రభుత్వమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తగినంతగా రంగుల ముడిసరుకు సరఫరాపై కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

భారతదేశంలో మశూచివ్యాధి నిర్మూలన

ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ అభినందన

న్యూఢిల్లీ, జూలై 6 (పి.టి.ఐ)

భారత దేశంలో మశూచి వ్యాధిని పూర్తిగా నిర్మూలించినందుకు ఆరోగ్య శాఖ మంత్రి కరణ్‌సింగ్ పేర ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హాల్ మెహలర్ ఎనినందన సందేశం పంపారు. సందేశంలో భారత ప్రభుత్వాన్ని ఆరోగ్య శాఖను వైద్యులను దేశంలో పని చేస్తున్న ప్రజలందరినీ ఆయన అభినందించారు.

భారత దేశంలో కొద్దిపాటి వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమనేది గత జూన్ ఆఖరు వరకు దేశంలో ఒక్కటి కేసు గూడా లేకపోవడం ఆశ్చర్యకరమైనదని గత మాసం మెడికల్ పత్రికలలో డాక్టర్ కరణ్‌సింగ్ తెలియజేశారు.

నేరడి ధరఖాస్తుదారుల సూతన కార్యక్రమం

హైదరాబాద్, జూలై 6

నేరడిగుండాలు నేరడి గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ దేవస్థానం ఇటీవల శ్రీ పాపని జనార్దన శాస్త్రిగారిని సహాయ పరిశీలకులుగా నియమించి వారి పర్యవేక్షణలో ఎన్నుకొన్నారు.

ఆయన ఇటీవల శ్రీ పి. జనార్దన్, ఉపాధ్యక్షులు శ్రీ పి. లక్ష్మీనారాయణ, పరాన కార్యదర్శి శ్రీ యం. నాగయ్య కోశాధికారి శ్రీ యం. నారాయణ కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ పి. రామయ్య, శ్రీ పి. రామయ్య, శ్రీ పి. రామయ్య,

పేరు మార్పు

మెదక్ జిల్లా మంథని తాలూకా యెలురి పోలీస్ స్టేషన్ అన్నపేరులో నివసిస్తున్నట్టి, హైదరాబాదులో గవర్నమెంట్ సిటీ కాలేజీలో బి.ఏ. సెకండ్ చదువుతున్న 20 సంవత్సరాల వయస్సుకలిగి కె. రామారావు దయ్యాల మారుడగు నేను కె. సత్యనారాయణ ప్రస్తుతం గల నా పేరును 'కె. సత్యనారాయణ'గా మార్చుకొంటున్నానని ప్రజలందరికి ఇందు మూలంగా తెలియజేస్తున్నాను.

(R-5721)

కావలెను

మాకు గాడ్రేజులు అవసరం లేదు కాని మాకు ఇన్ సెట్ సెడ్రు, పెస్ సెట్లు వగైరాల అమ్మకంలో కనీసం 2/3 సంవత్సరాల అనుభవంగల సమర్థులు, తమకెన సేల్స్ రిప్రజెంటేటివ్ కావలెను స్థానికి భావలు, తెలుగు తమిళం కన్నడం బాగుగా తెలిసి వుండాలి పూర్తి వివరాలు కాపు కోరుకొంటున్న జీతము వగైరాలతో ప్రస్తుతం బాక్స్ నెం. ఎ.బి-24 కేరాఫ్ ఆంధ్రభూమికి దరఖాస్తు చేయండి.

ఐహిరంగ ప్రకటన

బాక్లియింట్లు హైదరాబాదు చిక్కడపల్లిలో నివసిస్తున్న కీ॥ పూసం కాలయ్య కుమారులు (1) పూపల సత్యమూర్తి (2) పూపల వెంకటేశం (3) పూపల జగన్ (4) పూపల శ్రీరాములు మండి కొనుటకు ఎగ్రిమెంట్ కుదుర్చుకొని దరావతు సైకాన్ను కూడా చెల్లించారు. ఈ ఇంటికి ఉత్తరమున ఇంటి నెం. 1-8-292, దక్షిణమున 15 అడుగులరోడ్ తూర్పున: ఇంటి నెం. 1-8-277 పడమట. ఇంటి నెం. 1-8-279 పరిహద్దుగా నున్నవి.

పై ఇంటికి సంబంధించి ఎవ్వరికైనా దస్తావేజులు, హక్కులు, ఆస్తికి లేదా క్లయిములున్నచో అటివారు దిగువసంతకం చేసినవారికి సంబంధించిన డాక్యుమెంట్లతో ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి ఏడు రోజులలోగా తమ క్లయిములను అందజేయవలెను. లేనిచో అమ్మకపు లావాదేవీలు పూర్తి చేయబడును. ఆ తదుపరి ఎట్టి క్లయిములు పరిశీలింపబడవు.

ఇ. ఎస్. రాజారామ్
బి.ఏ, ఎల్.ఎల్.బి.
అడ్వొకేటు
1-8-118, చిక్కడపల్లి
హైదరాబాదు-20
ఫోను నెం. 61123

(R-5720)

భారత తంతి తపాలా శాఖ

(భారత ప్రభుత్వము)

హైదరాబాదు టెలిఫోన్ డిస్ట్రిక్ట్

తిరువ తెలిసినవిధంగా 8 మంది టెక్నిషియన్‌లు కావలెను.

ఇతర కమ్యూనిటీలు	రిజర్వు చేయబడినవి			55% లోపు పొందిన ఇతర కులాల అభ్యర్థులు దరఖాస్తు చేయ
	ఎస్‌సి	ఎస్‌టి	ఎక్స్ సర్వీస్‌మెన్	
6	1	-లేదు-	1	పనిలేదు

జీతంనుబట్టి మార్పులు వుంటాయి

జీతపు స్కేలు:— రు 260–8–300– ఇబి –8–340–10–360–12–420 ఇబి-12-480 (రివిజ్డ్) మరియు అనుమతింపబడిన ప్రకారం అలవెన్సులు.

వయసు :— 1-7-75 తేదీనాటికి 18 మరియు 24 సంవత్సరాల మధ్య. ఉన్నత వయోపరిమితి (I) షెడ్యూలు కులాలు/జాతుల మధ్య 5 సంవత్సరాల (II) ఎక్స్ సర్వీస్‌మెన్ మరియు తూర్పు పాకిస్తానునుండి వలసవచ్చినవారు, బర్మా, శ్రీలంకనుండి తిప్పి పంపబడినవారు, గోవా, డామన్ మరియు డియ్యూ నివాసులు, కెన్యా, ఉగాండా, రిపబ్లిక్ ఆఫ్ టాంగానికాలనుండి వలసవచ్చినట్టి కొన్ని ఇతరవర్గాల విషయంలో అమలులోనుండు నిబంధనల ప్రకారం సడలింపబడును

కనీస విద్యాయోగ్యతలు:— దిగువ తల్పిన యోగ్యతా క్రమంలో వుంటాయి. (i) కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన ఏ సాంకేతిక సంస్థనుండైనా ఎలక్ట్రికల్/మెకానికల్/రేడియో/టెలికమ్యూనికేషన్ లేదా ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా మరియు సేల్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌చే ఇవ్వబడిన డిప్లొమాలు (లేదా ii) కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన ఏ పారిశ్రామిక శిక్షణా సంస్థనుండైనా మెకానికల్/ఎలక్ట్రికల్/రేడియో టెక్నిషియనుల స్కిల్‌లో అప్రెంటిస్‌షిప్ సర్టిఫికేట్. దీనికి ఒకేషనల్ (లేదు లలో శిక్షణకు జాతీయ కౌన్సిల్‌చే పరీక్ష నిర్వహింపబడి అందు దయబడిన సర్టిఫికేట్లు (లేదా) (iii) కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన ఏ పారిశ్రామిక శిక్షణా సంస్థనుండైనా ఎలక్ట్రిషియన్/ఇనుస్ట్రుమెంట్ మెకానిక్/రేడియో మెకానిక్‌లో వొకేషనల్ (లేడ్ సర్టిఫికేట్ దీనికి ఒకేషనల్ (లేడులో శిక్షణకై జాతీయ కౌన్సిల్‌చే నిర్వహింపబడిన పరీక్ష. (లేదా (iv) ఫిజిక్స్ మరియు లెక్కలు సబ్జెక్టులతో మెట్రిక్యులేషన్ హైస్కూలు/హయ్యర్ సెకండరీ లేదా సమానమైన పరీక్ష

శిక్షణ పూర్తిచేయుటకు గడువు:— ఒక సంవత్సర మంటుంది. ఈ గడువుతో నెలకు రు. 80/— లు స్టయిపండ్ చెల్లింపబడును. మొదటి బ్యాచ్ 1975 నవంబరులో ప్రారంభమవుతుంది.

సర్వీసు నిబంధనలు:— మామూలుగా హైదరాబాదు టెలిఫోన్ డిస్ట్రిక్ట్ అధీన ప్రాంతంలోనే పని చేయాల్సివుంటుంది. కాని ఇండియాలో ఎక్కడికైనా ట్రాన్స్‌ఫర్ చేయబడవచ్చును అభ్యర్థులు అవసరమైనచో టెరిటోరియల్ ఆర్మీ చట్టం 1948 మరియు నిబంధనల ప్రకారం పేర్కొన్నట్టి గడువుకు పి అండ్ టి (టెరిటోరియల్ ఆర్మీ) సిగ్నల్ యూనిట్లలో పని చేయాల్సివుంటుంది

గమనిక:— అభ్యర్థులు హైదరాబాదు మరియు సికింద్రాబాదులో గల ఏ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలోనైనా రిజిస్టరై వుండాలి

దరఖాస్తు ఫారాలను "డిస్ట్రిక్ట్ మేనేజర్, టెలిఫోన్స్, సైఫాబాదు, హైదరాబాదు-500004" కార్యాలయం నుండిపనిరోజులలో పోస్టుకార్యాలయంలోనైనా రు. 1.00 మాత్రమే (ఎస్‌సి/ఎస్‌టి లకు సంబంధించి 25 పైసలు చెల్లించాలి మరియు సదరు రసీదును ఫారమ్ ఎసిజి-67 ఫారాలకై పంపే జాతపూర్వకమగు దరఖాస్తుతో జతపర్చి పంపాలి

పూరిచేసిన దరఖాస్తులను డిస్ట్రిక్ట్ మేనేజర్, టెలిఫోన్స్, సైఫాబాదు, హైదరాబాదు-500004 కార్యాలయంనకు 6-8-1975 తేదీలోగా చేరునట్లు పంపాలి.

కవరుపైన పెద్ద అక్షరాలలో "టెక్నిషియన్ ఉద్యోగానికి దరఖాస్తు" అని స్పష్టంగా పేర్కొనాలి.

DAVP-711(92)/75

ఉత్పత్తి పెంచడానికి నిరాటంకంగా విద్యుచ్ఛక్తి సరఫరా

ప్రధాని ఆదేశంపై మంత్రి కె. సి. పంత్ వివరణ

న్యూఢిల్లీ, జూలై 6 (పి.టి.ఐ)

నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకు విద్యుచ్ఛక్తి కొరతలేకుండా చూడాలని ప్రధాని ఇందిరాగాంధీ కోరినట్లు ఇంధనం వనరులశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ తన మంత్రిత్వశాఖ తాలూకు పార్లమెంటు సభ్యుల సలహాసంఘ సమావేశంలో చెప్పారు

దేశంలో విద్యుదుత్పత్తి ప్రాజెక్టుల నిర్మాణం సగటు తీరును కేంద్రం అపగమంగా గమనిస్తూ ఉన్నదని మంత్రి చెప్పారు పెరుగుచున్న సరఫరా పరిస్థితి కొంతమేరుగయిన విషయం నిజమే అయినప్పటికి విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రగతి ఎంతమాత్రం తగదని ఆయన అన్నారు

దేశంలో లోటుగనులున్న ప్రాంతాల్లో సూపర్ పవర్ స్టేషన నిర్మాణానికి ప్రణాళికల్యాంకు సహాయం కోరినట్లు మంత్రి చెప్పారు

అలు విద్యుచ్ఛక్తి కేంద్రాల్లో ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తిని ఏకీకరణకోసం నిర్మించే విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయడం ఆర్థికంగా లేదని అవసరాలనుబట్టి అన్ని ప్రాంతాలకు సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు

నేలబొగ్గు పరిశ్రమను గురించి చెబుతూ ప్రస్తుతం ఉన్న అనుభవంతోనే కార్మికులను ఉద్యోగులను పెంచకుండానే ఉత్పత్తిని రోజు 20 లక్షల టన్నులకు పెంచుతామన్నారు.

కలకత్తాలో అక్రమ లావాదేవీ పత్రాలు, బంగారం జప్తు

కలకత్తా, జూలై 6 (యు.ఎన్.ఐ)

ప్రభుత్వాధికారులు నిన్న ఇక్కడ ఎనిమిది ప్రదేశాలలో దాడులుజరిపి విదేశీ మారక ద్రవ్యానికి సంబంధించిన అక్రమ లావాదేవీ పత్రాలను స్వాధీనం చేసుకొన్నారు

ఈ దాడులలో కొంత మొత్తం నగదు, బంగారం, ఆభరణాలుకూడా పట్టుబడినట్లు అధికారి వర్గాలవారు చెప్పారు

ఈ విషయమై అదాయం పన్ను శాఖ అధికారులు, బంగారంకంట్రోలుశాఖ అధికారులు దర్యాప్తును పొరంభించారు

ఈ అధికారులు సెంట్రల్ కలకత్తాలోని మరో ప్రదేశంలో జరిపిన దాడిలో 1560 గ్రాముల బంగారం, పత్రాలు, అక్రమ లావాదేవీలకు సంబంధించిన పత్రాలు పట్టుబడినాయి.

చేనేత వస్త్రాల నిల్వలు కొనుగోలు చేయాలని రాజమండ్రి సభ విజ్ఞప్తి

రాజమండ్రి, జూలై 6 (పి.టి.ఐ)

చేనేత సహకార సంఘాల వద్ద పేరుకుపోయిన యాభై ఆరు కోట్ల రూపాయల విలువగల వస్త్రాల నిల్వలను, ఈ తితయ్యలతో పాటు పెంచుచలిచి, కొనుగోలుచేయాలని లేదా 25 శాతం తగ్గింపు ధరకు అమ్మడానికి అనుమతినియాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించడానికి ఇటీవల ఇక్కడ జరిగిన తూర్పుగోదావరిపేట చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశంలో నిర్ణయించారు సహకార సంఘాలు నష్టపోకుండా పెరిగిందంటలో ఎదో ఒక చర్యగైకొనవలసి అవసరమని సమావేశంలో అభిప్రాయపడినారు

సహకార నూలుమిల్లుల సమస్య సరఫరా లేకున్న నూలుధర మార్కెట్‌లో అలి పి నూలుధరకంటే ఎక్కువగా ఉన్నదని, ఈ పరిస్థితిని తొలగించాలని లేదా ఎక్కువగా వసూలు చేసే సొమ్మును తమకు ఇప్పించేయాలని ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.

నేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు దృష్టికి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తప్పనవి. ఎ.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య హామీ ఇచ్చారు.

విద్యార్థి సంఘాల ఎన్నికల రద్దుకు నిర్ణయంపట్ల హర్షం

విజయవాడ, జూలై 6

రాష్ట్రంలో విద్యార్థి యూనియన ఎన్నికల్ని రద్దుచేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చేసిన ప్రకటన పట్ల స్థానిక విద్యార్థి ఇందిరా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. వి. సుబ్బారావు తమ హర్షం తెలియచేశారు.

ఇప్పుడు అమలులో ఉన్న ఎన్నికల పద్ధతిని రద్దుచేసూ వ్యవస్థ పోటీలు అనుచితపోటీలలో పడవుల్లో మినిగా కాంగ్రేస్ విద్యార్థులను విద్యార్థి యూనియన్లనుసే కేటరీ పెసిడెంట్లుగా చేయడం జరుగుతుందని ఆ సుబ్బారావు ఇక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఎదానీ ప్రకటించిన 20 సూత్రాల అర్థిక కార్యక్రమంలో విద్యార్థుల వాసళ్ళకు కనిపిన అవసర వసువులు సరఫరా చేయడానికి కాలేజీలలో బుక్ బ్యాంకులు తెరిచి అవకాశం కల్పించినందుకు యూనియన్‌కు అధ్యక్షుడు తమ హర్షం ప్రకటించారు.

హుజూరాబాద్ సమితి బడ్జెట్ ఆమోదం

హుజూరాబాద్, జూలై 6

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సంబంధిత సమితి సర్వసభ్య సమావేశం ఇల్లందకుంట దేవాలయంలో సమితి అధ్యక్షుడు శ్రీ కేటరి శాయిరెడ్డి అధ్యక్షులగా ఇటీవల జరిగిన 1975–76 సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశం ఆమోదించింది.

శ్రీ కే శాయిరెడ్డి తమ వసంగంలో సమితిలోని పన్నకారు రైతులకు ఐ.ఎ.ఎస్ పథకం కింద రెండు లక్షల రూపాయల మేర రుణాలు మంజూరు చేసారని జిల్లా పరిషత్ విషయపరంగా కావడానికి అధికారులు, వ్యవసాయదారులు సమిష్టిగా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

హుజూరాబాద్ జిల్లా వీరమదేవరపల్లి సంబయతి సమితి సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు శ్రీ డి. వెంకటరావు అధ్యక్షతన జరిగినది మారిన సంవత్సరపు బడ్జెట్‌ను ఆమోదించారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.

సంఘ వ్యతిరేకులపై చర్యగైకొనడానికి అధికారాల వినియోగం

కర్ణాటక ముఖ్యమంత్రి హామీ

బెంగళూరు, జూలై 6 (పి.టి.ఐ)

అత్యవసరపరిస్థితి ప్రకటన మూలంగా లభించిన అధికారాలు లభించాయి. కాబట్టి సంఘ వ్యతిరేక శక్తులపై చర్య గైకొనడానికి ప్రభుత్వానికి స్వేచ్ఛనులభించిందని ఈ అధికారాలను వినియోగించి బ్లాక్ మార్కెట్ వర్తకులు అక్రమ లాభాలను పరులు మర్య దలారీలపై ప్రభుత్వం కఠిన చర్యలు గైకొనగలదని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీదేవరాజ్ అర్స్ నిన్న ఇక్కడ అకాశవాణి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు

చట్టాలలో ఉన్న లోపాలను అవకాశంగా తీసుకొని కొందరు పన్ను ఎగ్గొట్టుచున్నారు అవకాశాలు ఈ సంస్థ ఎగ్గొట్టలేకపోతే ఇక లేదని అయన అన్నారు

ఢిల్లీలో ఇండోనేషియా నౌకాదళాల ప్రధాన అధికారి చర్చలు

న్యూఢిల్లీ, జూలై 6 (యు.ఎన్.ఐ)

ఇండోనేషియా నౌకాదళాల ప్రధానాధికారి అడ్మిరల్ ఆర్ ఎస్ సుడర్సోనో నిన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీను కలుసుకున్నారు. అంతర్జాతీయ సముద్ర చట్టాలు, తీర్థాల్లో శ్రీ డి. ఆర్ కోహాలిని కలుసుకున్నారు.

ఇండోనేషియా నౌకాదళాల ప్రధానాధికారితోను నౌకాదళాలకు చెందిన ఇతర సీనియర్ అధికారులతోనూ నిన్న అయన విస్తృత చర్చలు జరిపారు

ఆ తరువాత అయన ఇండియాగేట్ వద్దగల అమర్ జవాన్ జ్యోతిని సందర్శించి, అక్కడ వున్న గుర్తుకు నివాళి అర్పించారు

రవాణా పర్మిట్లపై గుజరాత్‌తో ఒప్పందం

హైదరాబాద్, జూలై 6 (పి.టి.ఐ)

గుజరాత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మోటారు వాహనాల రవాణాను పరస్పరం అనుమతిస్తూ రెండు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది 200 ప్రభుత్వ రవాణా వాహనాలు 20 ప్రైవేటు రవాణా వాహనాలను రెండు రాష్ట్రాల్లోనూ రవాణాకు అనుమతిస్తూ ఇరు రాష్ట్రాలరవాణా అధికారుల త్వరలో ఒప్పందంపై సంతకాలు చేశారు ఈ ఒప్పందం కింద రెండు రాష్ట్రాల్లోనూ రవాణా చేయడానికి ఉభయ రాష్ట్రాల ప్రభుత్వ ప్రైవేటు వాహనాలకు తాత్కాలిక అనుమతులు గూడా ఇస్తారు

ఇండియాలో విద్యపై వార్షిక తలసరి వ్యయం 120 రూపాయలు

న్యూఢిల్లీ, జూలై 6 (యు.ఎన్.ఐ)

ఇండియాలో ఏడాదికి విద్యపై అవుతున్న తలసరి ఖర్చు 120 రూపాయలుగా ఉండగా కామన్వెల్త్ దేశాలలో ఇంత ఈఖర్చు తక్కువ కామన్వెల్త్ దేశాలలో ఏడాదికి విద్యపై అవుతున్న తలసరి వ్యయం 250 రూపాయలు

లండన్‌లోని అంతర్జాతీయ విద్యాభివృద్ధి సంస్థ ఇటీవల జరిపిన పరిశీలనలో ఈ వివరాలు వెల్లడయినవి

అన్నిదేశాల కంటే కెనడా విద్యపై ఎక్కువ మొత్తాన్ని ఖర్చుచేస్తున్నది ఈ దేశంలో ఏడాదికి విద్యార్థులకు అవుతున్న తలసరి వ్యయం ఒక వయ్యి 24వ రూపాయలు

బంగ్లాదేశ్‌లో వ్యయ బాలతత్వం ఇక్కడ ఏడాదికి అవుతున్న తలసరివ్యయం 54 రూపాయలు

తప్పుడు తూకాలు వాడిన పలు సంస్థలపై కేసులు

హైదరాబాద్, జూలై 6 (పి.టి.ఐ)

తక్కువ తూకంవేసి సరుకులు విక్రయించిన నేరానికిగాను భారత ఆహార కార్పొరేషన్ శ్రీకాకుళంశాఖ విశాఖపట్నంలోని ఈస్టకోస్ట్ గ్యాస్‌కంపెనీ, గిరిజన కార్పొరేషన్, హిందుస్థాన్ పామర్ కంపెనీ వంటి సంస్థలపై తూకాలు, కొలతలశాఖ ఆంధోళన్ గత మాసంలో కేసులు పెట్టినట్లు ఒక అధికార ప్రకటనలో తెలిపారు

ఇదే నేరంపై రాష్ట్ర రాజధానిలో గత మాసంశిక్షపొందినవారిలో ఒక అదుపాతన బార్ కేప్ యజమాని బట్టల వర్తకుడు వడ్డీ వ్యాపారి, ముగ్గురు ఇనుముదుకాణాల యజమానులు ఉన్నారు.

తప్పుడుతూకం నేరాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు గైకొనాలని, అవసరమైతే అరెస్టుచేయాలని తూకాలు కొలతల శాఖ కంట్రోలర్ శ్రీ పి. వి. ఎస్ ప్రసాదరావు తనశాఖ అధికారులను ఆదేశించారు ఇటీవలి కాలంలో శ్రీ ప్రసాదరావు హైదరాబాద్, సికిందరాబాద్ తిరుపతిలోబార్లు, దుకాణాలు, ఇతర సంస్థలను స్వయంగా తనిఖీచేసారు

ఉక్కు ఫ్యాక్టరీలో కార్మికులకు నిత్యావసర వస్తువుల సరఫరా

న్యూఢిల్లీ, జూలై 6 (యు.ఎన్.ఐ.)

కార్మికులకు నిత్యావసరసరకులకు ఏర్పాట్లు చేయాలని ఉక్కుఫ్యాక్టరీల ప్రధానాధికారులను ఉక్కు, గనుల వ్యవహారాల మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ కోరారు.

ప్రభుత్వ మోదిత దుకాణాలద్వారాగాని సహకార సంఘాలద్వారాగాని నిత్యావసర వస్తువుల సరఫరాకు ఏర్పాటు చేయాలని ఈ దుకాణాలు నెలకొల్పడానికి ఈ భవనాలు సమకూర్చాలనీ, సరుకులు తెచ్చుకోవడానికి వాహనాలు సమకూర్చాలనీ దుకాణాల సిబ్బంది వేతనాలు, నిర్వహణ ఖర్చులు కూడా ఫ్యాక్టరీలే భరించాలనీ పరిశ్రమల రంగంలో ఉక్కు ఫ్యాక్టరీల ప్రధానాధికారులను మంత్రి కోరారు

మంత్రి నిన్న ఈ అధికారుల సమావేశంలో సంయుక్తసాప్లయర్ స్థాయిలోనూ విభాగాల స్థాయిలోనూ కార్మిక సంక్షేమ సంఘాలు నెలకొల్పి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కూడా సూచించారు.

గుల్జారీలాల్ నందా 76వ జన్మదినం

న్యూఢిల్లీ, జూలై 6 (పి.టి.ఐ)

ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ గుల్జారీలాల్ నందా నిన్న 76 వ జన్మదినం జరుపుకున్నారు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సహా పలువురు ప్రముఖులు అతని నివాసానికి వెళ్ళి ఆయనను అభినందించారు.

మెదక్ జిల్లాలో 19 వేల హెక్టార్ల విస్తీర్ణంలో పరిసాగుకు సన్నాహాలు

సంగారెడ్డి, జూలై 6

మెదక్ జిల్లాలో ఈ పంటలో 19 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అధికదాలుబడి పంట వేయడానికి సాగుచేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి

జిల్లా కలెక్టర్ శ్రీ ఎమ్ డి మహమూద్ అలీ ఖరీఫ్‌పంట ప్రణాళికను వివరిస్తూ పై విషయం చెప్పారు

ఖరీఫ్ పంట కాలంలో 19 వేల 200 హెక్టార్ల విస్తీర్ణంలో సంకర జొన్నను సాగు చేయాలని సంకల్పించినట్లు ఆయన తెలియజేశారు

జిల్లాలో ఎరువుల పంపిణీని గురించి వివరిస్తూ అయన రైతులకు సకాలంలో ఎరువుల అందుబాటులో ఉండడానికై 21 సబ్ సెంటర్లను ఏర్పాటుచేసినట్లుచెప్పారు. ఈ సెంటర్లలో విత్తనాలుకూడా ఉంటాయని అవసరమైన రైతులు వీటిని వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు

ఖరీఫ్ పంటకాలంలో రైతులకు స్వల్పకాలిక రుణాలను మంజూరుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లాకు రెండులక్షల రూపాయలను కేటాయించింది. వినియోగదారుల సహకార కేంద్ర బ్యాంకు కోటి 10 లక్షల రూపాయలను రుణాలకు ఉద్దేశించింది అని కలెక్టర్ తెలియజేశారు

ఖరీఫ్ పంట ప్రణాళిక విజయవంతంగా అమలు కావడానికి తగిన చర్యలుగైకొంటుయనీ, ఈ ఖరీఫ్ పంట పనులను పర్యవేక్షించే అధికారులను అడుగుపెట్టవలసిన అవసరం అని సెంట్ పెరిక్షణలకు అప్పగించడం జరిగిందని శ్రీ మహమూద్ అలీ వివరించారు.

చిల్కలగూడ పోచమ్మ కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ

సికింద్రాబాద్, జూలై 6

చిల్కలగూడలోని పోచమ్మ కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధి కమిటి ఎన్నికలు ఇటీవల జరిగినవి

శ్రీ మోహన్‌లాల్ అగర్వాల్ అధ్యక్షులు శ్రీ ఎ. రామారావు, ఉపాధ్యక్షులు శ్రీ బాలకృష్ణ ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ నరసయ్య సంయుక్త కార్యదర్శి ఎస్ సాంబయ్య కోశాధికారి పదిమంది కార్యవర్గ సభ్యులు

శాసన సభ్యుడు శ్రీ ఎల్ నారాయణ మాజీ మేయర్ శ్రీ కాంతారెడ్డి సలహాదారు

మెదక్ జిల్లాలో పాఠశాల భవనాల నిర్మాణం పూర్తికి 231 వేలు

సంగారెడ్డి, జూలై 6

మెదక్ జిల్లాలో అసంపూర్ణంగా ఉండిపోయిన పాఠశాల భవనాల నిర్మాణాన్ని పూర్తిచేయడానికి జిల్లా పరిషత్ మూడవ స్థాయి సంఘం 2,31,170 రూపాయలు మంజూరు చేసినది.

నిన్న ఇక్కడ జరిగిన స్థాయి సంఘ సమావేశానికి జిల్లా కలెక్టర్ మహమ్మద్ మహమూద్ అలీ అధ్యక్షత వహించారు.

'చండూరులో రేడియో రూరల్ ఫోరమ్' ఏర్పాటు

నిర్మల్‌పూర్, జూలై 6

మెదక్ జిల్లా నిర్మల్‌పూర్ సమితిలోని చండూరు గ్రామంలో ఇటీవల రేడియో రూరల్ ఫోరమ్‌ను ఏర్పాటుచేశారు

ఈ ఫోరమ్ కార్యనిర్వాహకులుగా ఈ క్రింది వారు ఎన్నికయ్యారు

అధ్యక్షులు శ్రీ మాదిశెట్టి, ఉపాధ్యక్షుడు శ్రీ నారాయణరెడ్డి కన్వీనర్ శ్రీ రామలింగం

పిరితోపాటు మరో 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు

డీజెల్ పూయర్ ఇంజెక్షన్ పెన్సిలిన్ పుల్లలు

దయచేసి నంప్రదించండి

HYDERABAD

దగ్గులను కట్టిపడేసే ఛాంపియన్



గ్లైకోడిన్ దగ్గు దగ్గులను కట్టిపడేయగల గృహవైద్యం మరొకటి లేదు. దగ్గులను 4 స్థాయిలలో—అనగా మొదట, గొంతు, రొమ్ము, ఉపశిరిత్తులలో—ఎదుర్కొని శీఘ్రమే ఉపశమనాన్ని యిస్తుంది.

617/TL

ఉపయోగించండి, వాడుచు చేయండి- ప్రతిసారీ రూ. 4 కంటే అధికంగా

